తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
10 డిసెంబర్ 2024
పేజీలు : 08



# 80 కేజీల గంజాయి పట్టివేత



మరిపెడ డిసెంబర్ 9 (జనంసాక్షి) : పోలీసులు 80 కేజీల గంజాయిని పట్టుకున్న సంఘటన మరిపెడ మండల వురుషోత్తమాయంగూడెం శివారులో నిషేధిత గంజాయిని సోమవారం నాడు మరిపెడ, శిరోల్ , పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం నాడు ఎస్సై సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి కృష్ణ కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొని వివరాలను వెల్లడిస్తూ నిందితులు సీతారామరాజు జిల్లా చింతూరు మండల్ మోతుగూడెం కు చెందిన కొర్ర నర్సింగ్ తండ్రి కుస్టో 19 వృత్తి వ్యవసాయం, వంతల మోహన్ తండ్రి పద్దు వృత్తి వ్యవసాయం, వంతల సద్దు తండ్రి సోమనాథ్ ఈ ముగ్గురు 20 లక్షల విలువ గల 80 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తుండగా మరిపెడ శిరోల్ పోలీసులు పట్టుకున్నారని అన్నారు. ఇలాంటి గంజాయి సాగు అక్రమరవాణా చేస్తున్న వారిని పట్టుకోవడానికి మరిపెడ పోలీసులు ప్రతినిత్యం విశ్వ ప్రయత్నం చేస్తున్నారని ఇందులో భాగంగా పకడ్బందీగా రహదారులపై వాహనాలను తనిఖీ చేస్తూ 20 లక్షల అంచనా గంజాయిని స్వాధీనం చేసుకున్నారని. ఇలాంటి అక్రమ వ్యాపారాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని అన్నారు. పట్టుకున్న నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు అదే విధంగా ఎంతో చాకచక్యంగా నిషేధిత గంజాయిని పట్టుకున్న పోలీసులను అభినందించి రివార్డు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్ఐ సతీష్ గౌడ్, ఎస్సై సంతోష్ కుమార్, హీరోలు ఎస్సై నాగేష్, పోలీస్ సిబ్బంది నరేష్ పిసి మరిపెడ, సంజీవరావు పిసి శిరోల్ , సిహెచ్ సందీప్ డ్రైవర్ మరిపెడ ఉన్నారు.

# దేశం భవిష్యత్తును విద్యార్థులే..

- జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్ స్పైర్



జనగామ ప్రతినిధి, డిసెంబర్ 9(జనంసాక్షి ): బాల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కేంద్రంలోని సెయింట్ పాల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఐఏఎస్ ప్రారంభించారు.. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ తరగతి గదిలోనే భావి భారత శాస్త్రవేత్తలు తయారు అవుతారని, కావున ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించి వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలని కోరారు. రాబోయే రోజులలో జనగామ ప్రాంతం శాస్త్రవేత్తల నిలయం గా మారాలని జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున ఆకాంక్షించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ దేశం యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునేలా పిల్లలను ప్రోత్సహించడం మరియు వారు సున్నితమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా మారడంలో సహాయపడటం మన అందరి కర్తవ్యం అని , పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లద్వారా పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. అలాగే కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక పోవడం బోధన ప్రక్రియ కుంటి పడినతరునం లో కొత్త ప్రభత్వం పదోన్నతులు కల్పించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడానికి కృషి చేస్తున్నదని తెలిపారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ ప్రదర్శనలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన 265 ప్రయోగాలను ప్రదర్శించారు. మొదటి రోజు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో 6 మండలాలకు చెందిన సుమారు 10 వేల మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తిలకించారు. దీంతో సెయింట్ పాల్ ఉన్నత పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రమేష్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన కొరకు అన్నీ ఏర్పాట్లు చేశారు. విద్యార్థిని, విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతోపాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భావి సైంటిస్టులుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్ అభిప్రాయపడుతున్నారు. ప్రదర్శనకు విచ్చేసే విద్యార్థిని, విద్యార్థుల కొరకు సెయింట్ పాల్ ఉన్నత పాఠశాలలో గత రెండ్రోజులుగా అన్ని ఏర్పాట్లు చేశారు. రేపు చివరి రోజు జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, లింగాల ఘనపూర్ , తరిగొప్పుల మరియు రఘునాథ్ పల్లి మండలాల విద్యార్థులు ప్రదర్శన తిలకించే అవకాశం కల్పించినట్లు జిల్లా సైన్స్ మిగతా 2లో..

# బలి దేవతకు బర్త్‌డే వేడుకలా?

- బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథరావు



మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 9 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ఉద్యమం లో 1400 మంది యువకుల బలిదానాలకు కారణమైన బలి దేవత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించడం విడ్డురంగా ఉందని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథరావు పేర్కొన్నారు. సోమవారం బీజేపీ జిల్లా మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల వైఫల్యాలను నిరసిస్తూ నస్పూర్ కలెక్టర్ కార్యాలయం నూతన ద్వారం వద్ద బైక్ ర్యాలీ ప్రారంభించి మంచిర్యాల ఓవర్ బ్రిడ్జి మీదుగా శ్రీనివాస్ టాకీస్ రోడ్ – ముఖారం చౌరస్తా – అర్చన టెక్స్ చౌరస్తా – మార్కెట్ రోడ్ – బెల్లంపల్లి చౌరస్తా మీదుగా బీజేపీ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ... ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ 1400 మందిని బలి తీసుకున్న బలి దేవత అని గతంలో అన్నారని గుర్తు చేశారు. అలాంటి బలి దేవత కు పుట్టినరోజు వేడుకలు జరపడానికి కాంగ్రెస్ నేతలకు సిగ్గు ఉండాలని ఎద్దేవా చేశారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి 4 వేల చెల్లిస్తామని విస్మరించారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55,000 ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు తెలంగాణ పబ్లిక్ కమిషన్ 13 వేల ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేశామని చెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి 55 వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్‌క్యాలెండర్ ద్వారా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ అమలు చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో రజనీష్ జైన్, ఎనగందుల కృష్ణ మూర్తి, బొలిశెట్టి అశ్విన్, గుండా ప్రభాకర్, మాదవరపు వెంకట రమణ రావు, జోగుల శ్రీదేవి, బింగి ప్రవీణ్, సత్రం రమేష్, రెడ్డిమల్ల అశోక్, రాకేష్ రెన్వా, కుర్రే చక్రి, ఈర్ల సదానందం, పొన్నవేణి సదానందం మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు ప్రతినిధి, డిసెంబర్ 09(జనంసాక్షి) : ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో జిల్లా ప్రజలందరూ పాల్గొని సరియైన సమాచారం అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజా పాలన ఆరు గ్యారెంటీలలో భాగంగా 4వ గ్యారెంటీ అయిన ఇందిరమ్మ ఇల్లు పథకానికి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారి వివరాలను సేకరణను మొబైల్ యాప్ లో నమోదుకు సర్వే చేయబడుతుందనీ, జియో టాకింగ్ ఫోటో తీసుకోబడుతుందనీ, గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వచ్చే సిబ్బందికి ఇంటి స్థల ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలు, ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలియజేశారు.

# ట్రాన్స్ జెండర్ వ్యవస్థలో మార్పు రావాలి

- సైబర్ క్రైమ్ ఏసిపి విజయ్ కుమార్
- ట్రాన్స్ జెండర్ లకు సైబర్ సెక్యూరిటి , డిజిటల్ మీడియా అవగాహన సదస్సు

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 09 (జనం సాక్షి) :** బాలవికాస లో మాడ్రన్ అవేర్ నెస్ సొసైటీ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్ లకు సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మీడియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం ఏ.సి.పి విజయ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ లకు చట్టపరమైన గుర్తింపు హక్కు, సమాన అవకాశాలు మరియు ఉపాధిలో వివక్షత లేని హక్కు, గృహ ప్రవేశం, విద్యలో సమానత్వం, ఉంటుందని, వారిపై ఎలాంటి వివక్ష లేకుండా వారు సమాజంలో అన్ని అభివృద్ధి ఫలాలు పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు.సామాజిక వేత్త , ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ అడ్వైజర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ వ్యవస్థలో మారుపు అనేది రావాలి, గతంలో కంటే ఇప్పుడు ట్రాన్స్ జెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం వారికీ అవకాశాలను కల్పించడం జరిగింది. మొన్నటికి మొన్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు ట్రాన్స్ జెండార్లను హోం గార్డ్ గా నియమించడం జరిగింది. ఇలాంటి మరెన్నో అవకాశాలు ఈ రాష్ట్రప్రభుత్వం కల్పించాబోతుంది. ఇంలంటే సమూల మార్పులు జరిగేం క్రమంలో మీరు ఈ బెగ్గింగ్ విధానాన్ని విడిచి పెట్టి మీకు సమాజంలో ఒకే పేరు తెచ్చుకోవాదానికి ప్రయతిన్చాలై. అతి త్వరలో ప్రతి నియోజకవర్గంలో శాసన సభ్యులను కలిసి నియోజకవర్గంలో ఎంతమంది ట్రాన్స్ జెండార్లు ఉన్నారు వారికీ ఏం వసతులు కావాలో తెలుసుకుందామని అన్నారు.ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ స్టేట్ ప్రెసిడెంట్ లైలా మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి సమాన హక్కులు ఉంటాయని మన రాజ్యాంగం మనకు చెబుతోంది. ఇక్కద వ్యక్తి అనే



పదం ఆడ మగకు మాత్రమే కాదని ట్రాన్స్ జెండర్లకు వర్తిస్తుందని, దేశంలో ప్రతి ఒకరికి ఉపాది విద్యా ఆరోగ్య సంరక్షనతో పాటు అన్ని పౌర హక్కులు ఉంటాయని. కాబట్టి ఈ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పలక వర్గ సభ్యుఔ బిళ్ళ రమణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంజిత, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

## గీతాంజలి హైస్కూల్ విద్యార్థుల దాతృత్వం

**సోచ్ బ్లైండ్ ఫౌండేషన్ వారికి 65వేల752 రూపాయలు అందజేత**



**నర్సంపేట, డిసెంబర్ 9 (జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు సోచ్ బ్లైండ్ ఫౌండేషన్, హైదరాబాద్ వారికి తమ వంతు చేయూత అందించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు సోమవారం పాల్గొని మాట్లాడుతూ పిల్లలు సేవా గుణాన్ని, ఇతరుల పట్ల దయాగుణాన్ని, తోటి వారి పట్ల సహాయం చేసే తత్వాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్, ఇన్చార్జి రాదా, చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, సోచ్ బ్లైండ్ ఫౌండేషన్ మేనేజర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

**పెంచికల్ పేట్ డిసెంబర్ 9(జనంసాక్షి) :** ఎల్కపల్లి, నుండి హైదరాబాద్, కు అక్రమంగా తరలిస్తున్న, 6, పశువులను , నమ్మదగిన సమచరం మేరకు , సోమవారం ఉదయం 3, గంటల ప్రాంతంలో, స్థానిక ఎస్.ఐ. కొమురయ్య, పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో రాస్పల్లి గ్రామానికి చెందిన, బులోరా, డ్రైవర్, అంబిలపు. శ్రీకాంత్, జాడి. రవీందర్, చిట్యాల. సత్యనారాయణ, అను ముగ్గురిపై కేసు నమోదు చేసి, పశువులను గోశాలకు పంపడం జరిగిందని అన్నారు. అక్రమంగా ఎవరైనా , పశువులను తరలిస్తే, తమకు సమాచారం అందించాలని తెలిపారు.

## జవహర్ నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ సందర్శన

**ములుగు/వెంకటాపూర్,డిసెంబర్9 (జనం సాక్షి):** వెంకటాపూర్(రామప్ప) మండలంలోని జవహర్ నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్,నేషనల్ క్వాలిటీ అసురన్స్ స్కీం కింద సెలెక్ట్ అయిన భాగంలో సోమవారం రోజున జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.విపిన్ కుమార్, అసంక్రమిక వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్,తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ స్టేట్ ఎనక్వాస్ కన్సల్టెంట్ విజయలక్ష్మి మరియు ఇంఛార్జి డిపిఓ చిరంజీవి సందర్శించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లోని అన్ని రూములను ,పరిసర ప్రాంతాలను పరిశీలించి,జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ పొందటానికి,14 రకాల దయాగ్నొస్టిక్ టెస్టు కిట్లను, మందుల నిల్వలను ,రిజిస్టర్లను, సెంటర్ చుట్టూ



కాంపౌండ్ వాలును ,ఎలక్ట్రిసిటీ,వాటర్ సప్లై మొదలగు మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ మేనేజర్ శరత్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సంఘమిత్ర, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినికి ఘనసన్మానం



**చిట్యాల డిసెంబర్ 9( జనంసాక్షి) :** విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో నిర్వహించిన పోటీలలో జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని కొరండ్ల సిరి చందన జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. కాగా సోమవారం స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ, మార్క వీణా వాణి,ఉమాదేవి, జంబుల తిరుపతి, దొంతి రాంరెడ్డి, పోలోజు సంతోష్, సాయి సేవా సమితి సాయి రెడ్డి, సుర నరేందర్, కొడారి రవి విద్యార్థుల తల్లిదండ్రులు రాచర్ల కరుణాకర్, అన్నము రఘుపతి ,మోరాల శ్రీనివాస్ ,ముక్క రాజు, పిఎస్ ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు ఉమాదేవి రంజిత్ కుమార్ ,స్వరూప రూప శ్రీ ,రవీందర్, యోగానంద చారి, రామకృష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ తో సమీక్ష

**భూపాలపల్లి, డిసెంబర్ 9 (జనం సాక్షి) :** 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం కోసం మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని, భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం లో, జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సంవత్సరంలో సాధించిన విజయాలు,ఈ సంవత్సరానికి సింగరేణి 720 లక్షల టన్నులు ఏర్పరచుకున్న లక్ష్యాల గురించి చర్చించారు. బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా లక్ష్యాలను ఏర్పరచుకున్నా ఇప్పటివరకు కంపెనీ సాధించిన ఉత్పత్తి గురించి, అదేవిధంగా గత సంవత్సరం కంటే , ఈ సంవత్సరం కంపెనీ ఉత్పత్తిలో వెనుకబడడానికి గల కారణాలను గుర్తించారు, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అని దిశా నిర్దేశాలు చేసుకున్నారు, దానిలో భాగంగా ఎస్ డి ఎల్ సి పని గంటలు పెంపు తప్పనిసరిగా చేయాలని, ఎల్ హెచ్ డి పని గంటలు కూడా పెంచాలని.. భూగర్భ గనుల ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా ఉండటం వలన ఎక్కువ నష్టాలు వస్తున్నాయని.. భూగర్భ గనుల పనిగంటలు యంత్రాలు పెంచి నష్ట నివారణ చేయాలని వివరించారు..



# వంద శాతం లక్ష్యంగా పన్నుల సేకరణ

- వచ్చే మూడు నెలల్లో ప్రణాళిక బద్ధంగా సమష్టిగా కృషి చేయాలి
- మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 9(జనంసాక్షి):** పన్నుల సేకరణలో వేగం పెంచి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని మేయర్ గుండు సుధారాణి రెవెన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మేయర్,కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడేతో కలసి సర్కిళ్ల వారిగా ఆస్తి, నల్లా, ట్రేడ్ లైసెన్స్ పన్నుల సేకరణ, ఎల్ ఆర్ ఎస్, దస్త్రాల పరిష్కరణ, భువన్, మ్యుటేషన్, తదితర అంశాలపై పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, ట్యాక్సేషన్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.113 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 40 కోట్ల రూపాయలు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్ధంగా సమష్టిగా కృషి అన్నారు. ఆస్తి పన్నుతో పాటు వాటర్ టాక్స్ పై శ్రద్ధ వహించాలన్నారు.వార్డ్ ఆఫీసర్లు, ఆర్ ఐ ల వారిగా రోజువారీ పన్నుల సేకరణ లక్ష్యాన్ని విధించడం జరిగిందని, పక్షం రోజుల్లో పన్నుల వసూలు లో 60 శాతం పురోగతి సాధించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవిన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పన్ను సేకరించేలా ప్రతి రోజు రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మహా నగర పరిధిలో క్షేత్ర స్థాయిలో రెవిన్యూ సిబ్బంది మ్యుటేషన్ అయిన, కొత్త గృహాలను గుర్తించి అస్సెస్మెంట్, రివైజ్డ్ టాక్స్ వేయాలని అన్నారు.రెవిన్యూ, ఆరోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో రెసిడెన్స్ కు అనుమతి పొంది, కమర్షియల్ గా వినియోగించే ఫంక్షన్ హాల్స్, హాస్టల్స్,రెస్టారెంట్స్ పరిశీలించి ఆస్తిపన్ను తో పాటు నల్లా పన్ను కమర్షియల్ గా రివైజ్డ్ చేసి బల్దియా ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. బల్దియా వ్యాప్తంగా 100 ఫీట్ల రోడ్ లో గల భవనాల పర్మిషన్, డివియేషన్, రెసిడెన్షియల్, కమర్షియల్ వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. భువన్ ఆప్ లో గృహాల నమోదు వేగవంతంగా చేయాలని అన్నారు.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ నిమిత్తం ప్రతిరోజు కనీసం 15 దరకాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అన్నారు.సిటీజన్ చార్టర్ ను పటిష్ఠంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీ స్థలాలకు పన్ను, ఆస్తి పేరు మార్పిడి, బైఫర్కేషన్, కొత్త అసెస్మెంట్ తదితర విజ్ఞాపనలు వినతులు, సమస్యలను గడువులోగా పరిష్కరణ జరిగే విధంగా రెవిన్యూ ఆఫీసర్లు, ఉప కమిషనర్ లు పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమీక్షలో ఆదనవు కమిషనర్ జోనా, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఇంచార్జి సిపి రవీంద్ర, ఉప కమిషనర్లు రవీందర్, కృష్ణ రెడ్డి, ప్రసన్నారాణి, ఐటీ మేనేజర్ రమెష్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశం భవిష్యత్తును విద్యార్థులే..

అధికారి ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఎమ్. రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకల జమున, ఇన్ స్పైర్ పరిశీలకులు పింటు హతి , పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ మారియ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి సిహెచ్ఉపేందర్ , డీసీఈ బి కార్యదర్శి చంద్రభాను , ఏసీజీ ఈ టి . రవికుమార్ , జిల్లా సమగ్ర శిక్ష కొ ఆర్డినేటర్లు బొమ్మనబోయిన శ్రీనివాస్, తోట రాజు, నరసింహ రావు, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వంగాల రాజేందర్ పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

**పెద్దవంగర డిసెంబర్ 09(జనం సాక్షి )** కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కోరిపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోరిపల్లి గ్రామానికి చెందిన బినబోయిన బిక్షం(45), తండ్రి మల్లయ్య తనకున్న 30 గుంటల భూమిని వ్యవసాయ భూమిని వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన సొంత ఇంటిని మరమ్మతులు చేస్తుండగా సోమవారం రాత్రి గదిలో విద్యుత్ బల్బును అమరుస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరెంటు మీటర్ స్విచ్ ఆఫ్ చేసి చూసేసరికి అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుని భార్య భాగ్యమ్మ, ఇద్దరు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కుటుంబ సభ్యులు కన్నీరు ముందుగా విలపించడంతో స్థానికులు కంటతడి పెట్టారు. మృతునికి భార్య భాగ్యమ్మ ఇద్దరు కుమార్తెలు సమత (18) మమత (15)ఉన్నారు.

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

◆ తెలంగాణ ప్రజల కలనేరవేర్చిన తల్లి సోనియమ్మ ◆ మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

**పరకాల,డిసెంబర్9(జనంసాక్షి):** పరకాల పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలు సోమవారం రోజున కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినందుకు, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆరు గ్యారంటీల హామీ అమలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల అధ్యక్షుడు కటుక్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పాడి కల్పనదేవి,మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యకుడు ఇర్ల చిన్ని,కౌన్సిలర్లు మడికొండ సంపత్,నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్,



మార్క ఉమారఘుపతి,పసుల లావణ్య రమేష్, మీడియా ఇంచార్జీ దార్న.వేణుగోపాల్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గోనాదు,ఎండి రంజాన్ అలీ, మడికొండ శ్రీనివాస్,ఎండి.జాఫర్ రిజివి,మెరుగు శ్రీశైలం,చందుపట్ల రాఘవరెడ్డి, పబ్బా శ్రీనివాస్,దుబాసి వెంకటస్వామి, మంద నాగరాజు,ఉడుత సంపత్, బొమ్మకంటి చంద్రమౌళి, బండారి కృష్ణ, గౌటే రమేష్,వెల్దండ సురేష్ కుమార్,బొచ్చు శ్రీధర్,సోషల్ మీడియా ఇంచార్జీ గడ్డం శివ, బొచ్చు జెమిని,కొక్కిరాల తిరుపతి రావు,ఏకు బొబ్బిలి,మచ్చ సుమన్,ఎండి అలీ,దుప్పటి రాజేష్, మరియు పరకాల మండల మహిళ కమిటీ అధ్యక్షురాలు పసుల విజయ,దామ రజని, లక్కం వసంత,కొక్కిరాల స్వాతి, దాట్ల కోమల పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ ను పెంచకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం

**నల్లబెల్లి, డిసెంబర్ 09 (జనంసాక్షి):**వికలాంగుల చేయూత పెన్షన్ ను పెంచకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు అన్నారు. వికలాంగుల పెన్షన్ను పెంచాలంటూ ఇందిరా పార్క్ నుండి అసెంబ్లీ ముట్టడికి వెళ్లే క్రమంలో వారిని నల్లబెల్లి పోలీసులు సోమవారం అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. పెన్షన్లను పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఏడాది కాలం పూర్తి అవుతున్న ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనలు చేయకపోవడం బాధాకరమన్నారు. శాంతియుత వాతావరణంలో ఉద్యమాన్ని చేయడానికి వెళుతున్న మమ్మల్ని అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వికలాంగుల దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం నూతన పథకాలను ప్రవేశపెడతారని ఆశగా ఎదురు చూసామని తెలిపారు. కానీ ఎలాంటి



పథకాలను ప్రవేశపెట్టకుండా యావత్ తెలంగాణ వికలాంగులను నిరాశకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వికలాంగుల పెన్షన్ను పెంచాలని, లేని యెడల ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు ఈదునూరి విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చింత కుమారస్వామి, జిల్లా నాయకుడు మంద రవి ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల

# సమస్యలు పరిష్కరించాలి

◆ మండల కార్యదర్శుల అధ్యక్షులు చెలకల రాజు



మల్హర్, డిసెంబర్ 09(జనంసాక్షి) తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ (టీపీఎస్ఫ్)ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చెలకల రాజు, మండలం లోని పంచాయతీ కార్యదర్శులు అందరి సమక్షంలో ఈరోజుఎంపిడిఓ కే శ్యాంసుందర్‌కు తమ ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వివిధ శాఖలకు సంబంధించిన పనులను కూడా సర్వేల రూపంలో అవిశ్రాంతిగా కార్యదర్శులతో పనులు చేయించడం సరికాదని వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని కార్యదర్శుల మండల అధ్యక్షులు చేలుకల రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు మల్లికార్జున్,సతీష్, సాయి చరణ్, భాస్కర్ రెడ్డి, శివకుమార్, దేవేందర్ రెడ్డి, శరత్చంద్ర, సునీత, రజిత,పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



మల్హర్, డిసెంబర్ 09(జనంసాక్షి) మండల పరిధిలోని పెద్దతుండ్ల గ్రామం లో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.అనంతరం పిఏ సిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుచూ నాలుగు కోట్ల తెలంగాణా ప్రజల చిరకాల స్వప్నం సహకారం చేసిన సోనియా గాంధీ కి తెలంగాణ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బండ కిషన్ రెడ్డి ని పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల రాహుల్, బండ విష్ణువర్ధన్ రెడ్డి, మంత్రి రాజ సమ్మయ్య, బండారి నర్సింగా రావు,రమణ రెడ్డి, కాటం మధుకర్ రెడ్డి, అంజి, మిద్దెరాములు, నరేష్, అనిల్, తాటికొండ కుమారస్వామి, తాటికొండ రాఘవ చారి, జంగా పోషయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

# టెన్నిస్ వాలీబాల్ జాతీయ స్థాయి ఎంపికైన పాలకుర్తి మండల వాసి

**పాలకుర్తి, డిసెంబర్ 09 (జనంసాక్షి):** జనగామ జిల్లా,పాలకుర్తి మండలం, మల్లంపల్లి గ్రామం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గుగులోతు శోభన్ ఈనెల 7, 8 తేదీల్లో జనగామ లోని ధర్మకంచ జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి ఎంపికైనట్లు జనగామ జిల్లా టెన్నిస్ వాలీబాల్ సెక్రె టరీ తేజవత్ మోహన్ తెలిపారు. ఈనెల 31 జనవరి 1,2 తేదీల్లో జాతీయ స్థాయిలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర లోని వారణాసిలో జరిగే క్రీడల్లో పాల్గొంటారని వారు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ తేజవత్ మోహన్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల గ్రామ పెద్దలు శోభన్‌ను అభినందించారు.



# కోట గుళ్లులో టీఎస్ఎస్‌పి రిజర్వు ఇన్స్ పెక్టర్ ప్రత్యేక పూజలు





**గణపురం, డిసెంబర్ 9 (జనంసాక్షి):**కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో సోమవారం పర్వదినం సందర్భంగా రేగొండ టీఎస్ఎస్‌పి రిజర్వు ఇన్స్ పెక్టర్ కుమ్మరి చంద్రన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు చంద్రన్నకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన రిజర్వ్ ఇన్స్ పెక్టర్ చంద్రన్నకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఘనంగా సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్09,(జనంసాక్షి):** డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ పురపాలక సంఘం అధ్యక్షులు గండ్రత్ ఈశ్వర్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అర్జుమంద్ అలీ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఎంబడి రాజేశ్వర్ ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సమరసింహా రెడ్డిలు కేక్ కట్ చేసి, సంబరాలు జరిపారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పటు చేసిన ఘనత సోనియా గాంధీదే అని ,తెలంగాణ ప్రధాత అంటూ కొనియాడారు. కార్యక్రమ ంలో నాయకులు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రాకేష్,పార్టీ మండల అధ్యక్షులు కుంట వేణు గోపాల్ ,ఆయన్నగారి పోశెట్టి ,అజహర్,మతీన్,నర్సారెడ్డి,గాజుల రవికుమార్,పెండెం శ్రీని వాస్ ,పూదరి అరవింద్,రాజేందర్, మోయిన్,సింధియా సోమేష్,సభ కలీం,రఫీ,కలీం ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో మూడవ స్థానం



**ఖానాపూర్ డిసెంబర్ 09 (జనంసాక్షి):** ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో మండలంలోని బీర్నంది ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జీ.వెంకటేష్ మూడవ స్థానం దక్కించుకున్నారు. సోమవారం ఈ సందర్భంగా వెంకటేష్‌తో పాటు ఆయనకు సూచ నలు ఇచ్చిన ఉపాధ్యాయుడు ప్రకాష్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రేమ్ సాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిఎల్‌వి ప్రసాద్, ఉపాధ్యాయులు గంగన్న, నారాయణ, రాఘవేందర్, వనజ లతోపాటు ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి,(జనంసాక్షి):** ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో, సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి ల ఆదేశాల మేరకు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన 78వ జన్మదిన వేడుకలు , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో టిపిసిసి సభ్యులు చల్లూరి మదు,కౌన్సిలర్స్ దాట్ల శ్రీనివాస్,ముంజల రవీందర్, సజ్జనపు స్వామి,శిల్ప,అనిల్,చల్ల రేణుక,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మాలతి,పద్మ,పుష్ప పాల్గొనడం జరిగింది.

# విద్యార్థుల భవిష్యత్తుకై తల్లిదండ్రులు పాటుపడాలి



**పరకాల,డిసెంబర్ 9 (జనంసాక్షి):**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై గురువులతోపాటు తల్లిదండ్రులు తమవంతు పాత్ర పోషించి వారి ఎదుగుదలకు పాటుపడాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ కే సంపత్ కుమార్ అన్నారు. సోమవారం రోజునప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల నడవడికను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ, ప్రతి రోజు ఇంటి వద్ద చదువుకునే విధంగా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. అధ్యాపకులు చెప్పే ప్రతి విషయాన్ని తరగతి గదికి విద్యార్థులు పరిమితం చేస్తున్నారని, ఇంటికి వెళ్ళాక చదివించే బాధ్యత తల్లిదండ్రులదే అని తెలిపారు. కళాశాలలో ఉన్నంత వరకు అధ్యాపకులు బాధ్యతతీసుకుంటారని, ఇంటికి వెళ్లాక తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా చదివిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ప్రాథమిక అవసరమైన పోషకాహారం అందిస్తేనే పిల్లలు చదువులపై దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వంద రోజులని సంవత్సరం గడిచినా హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

- సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్



**తొర్రూరు, డిసెంబర్ 9 (జనంసాక్షి):** వంద రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా నేటికి హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ విమర్శించారు. సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యుడు జన్నపరెడ్డి సోమిరెడ్డి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ మండల కమిటీలో స్థానిక సమస్యలు ప్రభుత్వ హామీలు అనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్ మాట్లాడుతూ 6 గ్యారంటీలలోని అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం గడిచిన ప్పటికీ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని. అంతేకాకుండా ఇచ్చిన హామీలను సైతం మేము ఎప్పుడు అన్నామని మాట మారుస్తుందని ఎద్దేవా చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొందు దొందే అన్న తీరుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలు ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో అనేక కష్టనష్టాలు ఎదుర్కొన్నామని.. గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే. ప్రతిపక్ష పార్టీలను తిట్టడంలో చూపించే శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చూపించడం లేదని అన్నారు. గత ప్రభుత్వం నియంత పోకడలను అవలంబించినందుకే ప్రజలు బుద్ధి చెప్పారని ఈ ప్రభుత్వం కూడా ప్రజా ప్రభుత్వమని చెప్పుకోవడం కాకుండా నియంత పోకడలను అవలంబిస్తే ఈ ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వానికి పట్టిన గతే తప్పదని హెచ్చరించారు. మంగళవారం నుండి తొర్రూరు మండలంలోని గ్రామాలలో ఇంటింటికి సిపిఎం పార్టీ వెళుతుందని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, గుడ్డేటి సాయిమల్లు, ఉమ్మగాని యాకయ్య, జమ్ముల శ్రీను, బోర స్వామి, గజ్జి రామ్మూర్తి, ఎండి నజీర్, సోమయ్య, యాకయ్య పాల్గొన్నారు.

# అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి

- బెల్లంపల్లి ఏసీపి రవికుమార్



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 09 (జనంసాక్షి) :** అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్ (ఐజి), మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఊరు మందమర్రి గ్రామ నివాసుడైన మావోయిస్టు పార్టీ సభ్యుడు బబ్బెర రవి ఇంటికి వెళ్లి ఆయన తల్లి లక్ష్మిని కలిశారు. ఆమె ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 24 సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉన్న ఆమె కుమారుడిని లొంగిపోయేలా నచ్చజెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమెకు కొన్ని నిత్యావసర సరుకులు,25 కిలోల బియ్యం, దుప్పట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధ్యం కాని సిద్ధాంతాలు, ఆశయాలతో అడవిలో ఉంటూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారే తప్ప, సాధించింది ఏమి లేదన్నారు. జన జీవన స్రవంతిలో కలిస్తే పునరావాసం కల్పిస్తామని, అనారోగ్యం తో ఉన్నవారికి మెరుగైన చికిత్సనందిస్తామని హామీ ఇచ్చారు. ఏలాంటి ఇబ్బందులున్నా చట్టపరిధిలో పరిష్కరిస్తామని పేర్కొ న్నారు. ఇప్పటికే ఎందరో ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు శోకం మిగిల్చారని పేర్కొన్నారు. వారు అక్కడ అడవిలో ఉండి ఇక్కడ కుటుంబ సభ్యుల పరిస్థితులను ఏమాత్రం అర్థం చేసుకోవడం లేదని, ఫలితంగా ఇక్కడి వాళ్ళ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 9 (జనంసాక్షి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కోరారు. సోమవారం తెలంగాణ తల్లి విగ్రహ విష్కాపన సందర్భంగా శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంతోమంది అమరవీరుల స్ఫూర్తితో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో తెలుగు తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంత ముఖ్యమో , అంతకుమించి నిజాం రాజుల కాలంలో ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు ప్రాణాలొడ్డి తెలంగాణలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించడం ఎంతో ఆవశ్యమని అన్నారు. గడిచిన సంవత్సరకాలంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం పూర్తిగా నెరవేర్చలేక విఫలమైనట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని గట్టిగా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి బేశ జాలకు లేకుండా నిర్వహించాలని కోరారు.

### గణపురం మండల కేంద్రంలో ఘనంగా

# సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు



**గణపురం, డిసెంబర్ 9 (జనంసాక్షి):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సోనియాగాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన గొప్ప వ్యక్తి సోనియాగాంధీ అని కొనియాడారు.తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి చోటె మియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్, మాజీ జెడ్పి టీసి ముత్యాల రాజయ్య, వడ్ల కొండ నారాయణ, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్, గుజ్జ గంగాధర్ రావు, కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్, పోషల మహేష్, మార్క కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఒరుగంటి కృష్ణ,, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



**నడికూడ, డిసెంబర్ 9 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలోని కంఠాత్మకూరు గ్రామానికి చెందిన తడక స్వామి, సాధు కొమురయ్య, పల్లెబోయిన ఉపేంద్ర, సర్వాపూర్ గ్రామంలోని భోగి కొమరమల్లు, చర్లపల్లి గ్రామానికి చెందిన శీలం సారమ్మలు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభల జయప్రదం చేయాలి



**పాలకుర్తి, డిసెంబర్ 09 (జనంసాక్షి):** ఈనెల 27, 28 తేదీలలో జనగామ జిల్లా మూడో మహాసభలు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోనూ నిర్వహించడం జరుగుతుందని, ఈ మహా సభలకు, వివిధ ప్రజాసంఘాలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న కోరారు.సోమవారం పాలకుర్తి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో మహాసభల కరపత్రం పంచుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమాఖ్యత, సమగ్రత , సార్వభౌమత్వం కాపాడటం కోసం అనేక త్యాగాలు చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఎం పార్టీ అని పేర్కొన్నారు. దేశంలో ఆస మానతలు దోపిడి లేని సమాజం కోసం పోరాడుతుందని క్షేత్రస్థాయి నుండి ప్రజల పక్షాన నిలబడి ప్రజా గొంతుకగా అనేక పోరాటాలు నడుపుతున్న పార్టీ అన్నారు,.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు కు పోరాడుతుందని అన్నారు. ఈ బహిరంగ సభకు వేలాది మంది ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, నాయకులు కౌడగాని మల్లేష్, హైమ, నక్క సోమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**మహదేవపూర్, డిసెంబర్ 9 (జనంసాక్షి):** మహదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మహిళ నాయకురాలు శ్రీపాద ప్రధాన చౌకొ కూడలి వద్ద హాజరై సోనియా గాంధీ జ న్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భముగా పిఏసి యస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. మాజీ ఎంపీపీ రాణిబాయి. మాజీ సింగల్ విండో చైర్మన్ వామన్ రావు. మాట్లాడుతూ.తల్లి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చి నాలుగున్నర కోట్ల రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ ఇచ్చి రాష్ట్ర ప్రజల కోరికను నెరవేర్చిన సోనియా గాంధీకి రుణపడి ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు సిపిఎం పార్టీ నాయకుల వినతి



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 9 (జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయబడింది. సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చేతికి అందిన వరి, పత్తి, కంది, కూరగాయల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు అడిషనల్ కలెక్టర్కు వివరించారు. వెంటనే సమంత రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సర్వేలు చేయించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, రాజేందర్ పాల్గొన్నారు. మట్కా, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మట్కా, బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని వెంటనే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు జిల్లా అడిషనల్ పోలీస్ అధికారి ప్రభాకర్ రావుకు వినతి పత్రం అందజేశారు. మట్కా ( సట్కా) జూదం వల్ల ఎంతో మంది సర్వసం కోల్పోయి రోడ్డున పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా యువత వెళ్తున్నారని పేర్కొన్నారు. బెల్ట్ షాపులు గ్రామాల్లో, పట్టణాల్లో, అన్ని వీధుల్లో, కిరాణా షాపుల్లో ఎక్కడబడితే అక్కడ ఏర్పాటు చేసుకొని మద్యం సేవించడం ద్వారా ప్రజలు ఇబ్బందులకు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆనంద్ కుమార్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా ధారావత్ రాజ్ కుమార్ ఎన్నిక



బయ్యారం, డిసెంబర్9(జనంసాక్షి): బయ్యారం ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీఓ చంద్రమోహన్ ఆధ్వర్యంలో సోమవారం బయ్యారం మండల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా బాలాజీపేట గ్రామ పంచాయతీ సెక్రటరీ ధారావత్ రాజ్ కుమార్ ఎన్నిక కాగా గౌరవ అధ్యక్షులుగా బయ్యారం గ్రామ పంచాయతీ సెక్రటరీ బానోత్ శ్రీధర్,జనరల్ సెక్రటరీగా బానోత్ నరేష్,కోశాధికారిగా వట్టం సురేందర్,ఉపాధ్యక్షురాలులావుడ్య పావని,ఉపాధ్యక్షులుగా సూర్నపాక వేణు,గౌరవ సలహాదారుగా మాలోత్ మోతిలాల్,గౌరవ సలహాదారుగా జనగాం రామస్వామి, గౌరవ సలహాదారులుగా నౌరాక్ అలీ,డోలి రమేష్,రఫీ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఎంపిడిఓ శుభాకాంక్షలు తెలియ జేశారు.

# ఫాక్ట్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు దోమతెరల పంపిణీ



**పరకాల, డిసెంబర్ 9(జనంసాక్షి):** పరకాల పట్టణంలోని అరుణ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఫాక్ట్ కంపెనీ వరంగల్ జోనల్ మేనేజర్ బి. శివేంద్ర కుమార్ దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఫాక్ట్ ఎరువులు 1947లో ఉద్యోగ మండల్ లో ఉత్పత్తిని ప్రారంభించారని, ప్రస్తుతం 20-20-0-13, ఎం ఓ పి, 15-15-15, అమోనియా వంటి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జోనల్ మేనేజర్ బి. శివేంద్ర కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వి. విష్ణువర్ధన్ రెడ్డి, అరుణ ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ యజమాని గందె వెంకటెశ్వర్లు , డీలర్ ఆనందం, రైతులు దగ్గు విజ్జన్ రావు, రైతులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రకటించిన

# సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు

◆ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి



**కాటారం, డిసెంబర్ 09, (జనంసాక్షి):** తెలంగాణ ప్రదాత ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాటారం మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షాలను, మిత్రపక్షాలను ఒప్పించి తెలంగాణ అమరుల త్యాగాన్ని బలిదానాల్ని చూసి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, ఓ బి సి మండల అధ్యక్షుడు కొట్టే ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, కొట్టే శ్రీహరి ,మాజీ సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, రఘురాం నాయక్, కడారి విక్రమ్, గద్దల రమేష్, శకుంతల, మంత్రి నరేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో పూజలు



**పరకాల రూరల్, డిసెంబర్ 9(జనంసాక్షి):** పరకాల నియోజకవర్గ శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ 79వ, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో సోనియా గాంధి గోత్ర నామాలతో అర్చన చేయించారు.కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , ఓడిసియంయస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం, రాయపర్తి మాజీ యంటిసి పర్నం మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ పాడి కల్పణ దేవి-ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, బొమ్మకంటి రుద్రమదేవి-చంద్రమౌళి, లక్కం వసంత-శంకర్, బీరప్ప దేవాలయ చైర్మన్ పోతురాజు కోటి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మటి కృష్ణ కాంత్, మంద శ్యామ్,కొక్కిరాల స్వాతి, మంద నాగరాజు, దావు పర్మేశ్వర్,ఉడుత సంపత్, యుండి అలీ,మచ్చ సుమన్, బొచ్చు జెమిని,కొడపాక ఐలయ్య, షఫీ,గడ్డం శివ, మంద వెంకటేష్, ఒంటేరు సదానందం, కే సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**రామకృష్ణాపూర్,(జనంసాక్షి):** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, సీనియర్ నాయకులు యాకూబ్అలీమాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా, ప్రజా పాలనలో భాగంగా మహిళలకు గత సంవత్సరం సోనియా గాంధీ జన్మదినం రోజున ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసారని, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీని పది లక్షలకు పెంచారని,బడుగు బలహీన వర్గాలకు ఆరు గ్యారంటీ అమలు చేస్తూ అభివృద్ధి పథంలో తెలంగాణను దిగ్విజయంగా నడిపిస్తు రెండో సంవత్సరంలో అడుగిడుతన్న సుభసందర్బంగా ప్రజా పాలనప్రజావిజయోత్సవాలలో ప్రభుత్వంతోపాటు ప్రజలు పాల్గొంటున్నారని తెలిపారు. సుమారు యాభై వేల ప్రభుత్వ ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియామకాలు చేపట్టినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ జంగం కళ, కౌన్సిలర్ పనస రాజు, సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్, మెట్ట సుధాకర్, పలిగిరికనకరాజు, బుడిగే శ్రీను, లాడెన్, గోపురాజం, గోపతి బానేష్, అక్కల లచ్చన్న, పుల్లూరి కళ్యాణ్ మహిళా నాయకురాళ్లు సునీత, కమల, సృజన, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలో

# ప్రతిభ కనబర్చిన కేజీబీ విద్యార్థినులు



**నెరడిగొండ డిసెంబర్9(జనంసాక్షి):** విద్యార్థులు చదువు తోపాటు అన్ని రంగాల్లో రాణించాలని మండల కేంద్రంలోని కేజీబీ పాఠశాల ప్రత్యేకాధికారి రజిత అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ ఎస్ జిఎఫ్ఐ అండర్-17 సాఫ్ట్ బాల్ బాలబాలికల పోటీలో ఆదిలాబాద్ జిల్లాలోని నెర డిగొండ మండల కేంద్రంలోని కేజీబీ విద్యాలయాన్ని చెందిన విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి కాంస్య పతకం సాధించారని కేజీబీ పాఠశాల ప్రత్యేకాధికారి రజిత పేర్కొన్నారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సోమవారం రోజున పాఠశాల ప్రత్యేకాధికారి వ్యాయామ ఉపాధ్యాయురాలు స్నేహా తోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ



**పరకాలరూరల్,(జనంసాక్షి):** పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన దొమ్మటి సువర్ణ కుటుంబ సభ్యులను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సోమవారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా సువర్ణ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించి ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**బోథ్, డిసెంబర్ 09(జనంసాక్షి):** తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు.సోమవారం బోథ్ మండలంలోని సొనల గ్రామములో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు..స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ అనంతరం వృద్దులకు స్వేటర్లు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.బోథ్‌లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి తొర్రూరు ఆసుపత్రులను ఉన్నతశ్రేణి ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలి

◆ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, డిసెంబర్ 09 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పాలకుర్తి, తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రులను ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా తీర్చి దిద్దాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజానసింహను కోరారు. సోమవారం మంత్రి దామోదర రాజ నర్సింహను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి 50 పడకల ఆసుపత్రిగా పాలకుర్తిని, వంద పడకల ఆసుపత్రిగా తొర్రూరును ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలని కోరుతూ సచివాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా పాలకుర్తి నియోజకవర్గం లోని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందలేదని అన్నారు. అరకొర వసతులతో కాలయాపన చేశారని, వైద్యరంగంపై దృష్టి సాధించలేదని తెలిపారు. తొర్రూరును వంద పడకల ఆసుపత్రిగా, పాలకుర్తిని 50 పడకల ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా అభివృద్ధి గతంలో ఆచరణలో సాధ్యం కాలేదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందకపోవడంతో మహబూబాబాద్, వరంగల్ కు వెళ్లేవారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సకల సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాలకుర్తి, తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రులను ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి పెట్టాలని కోరారని తెలిపారు. ఆసుపత్రుల అభివృద్ధి హామీలకు పరిమితం కాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వ



ఆసుపత్రులను ఉన్నతశ్రేణి ఆసు పత్రులుగా తీర్చి దిద్దాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు చర్యలు చేపట్టాలని కోరడంతో స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ పాలకుర్తి, తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రులను ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా అభివృద్ధి చేసేందుకు స్పందించి అనుమతులను మంజూరు చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా తీర్చిదిద్దేందుకు స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# టీ గ్లాస్‌లతో సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల నిరస

**భూపాలపల్లి, డిసెంబర్ 9 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాయ్ తాగి తమ సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు టీ కప్పులతో నిరసన తెలిపారు. సోమవారం 3వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్,ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ దీక్షలకు సంఘీభావం తెలిపి, మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లుగా శ్రమదోపికి గురైన సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీక రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘము రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత మాట్లాడుతూ గత ఏడాది వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించారని గుర్తుచేశారు. టీ తాగే సమయంలో తమ సమస్యలు పరిష్కరించవచ్చని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్టు



ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. .ఈ అసెంబ్లీ సమావేశాల్లోపు తమ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 10 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు.అందరికీ జీవిత, ఆరోగ్య బీమా సదుపాయాలు కల్పించాలన్నారు. ఉద్యోగ విరమణ చేసేవారికి రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘము భాద్యులు మారం మహేందర్ రెడ్డి, సుదర్శన్, హేమ, నరేష్ కుమార్, రాజు, తిరుపతి, మల్లికార్జున్, శ్రీనివాస్, హరీష్, కుమార్, శశికల, శ్రీవాణి, సృజన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**చిట్యాల డిసెంబర్ 9 (జనంసాక్షి):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిల భారత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం



ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ ఆర్థిక పురోగతిని సాధించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు 10 లక్షల ఉచిత వైద్యం, గృహ జ్యోతి ద్వారా మహిళలకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, ఓబిసి మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు పర్లపల్లి కుమార్, గోల్కొండ నాగరాజు, ఆరేపల్లి రామణ, శివ, రాజు, చిరంజీవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సీఎం కప్
# క్రీడలు ఎంపీడీవో భాస్కర్

**గణపురం, డిసెంబర్ 9 ( జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా సీఎం కప్ క్రీడలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తేది:10.12.2024 రోజున ఉదయము 10.30 గం.లకు ప్రారంభం కానున్నాయని కావున మండల స్థాయిలో 10, 11, 12 తేదీల్లో నిర్వహించడం జరుగుతాయని ఎంపీడీవోలో భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటలా పోటీలు కోకొ, కబడ్డీ ,వాలి బాల్ క్రీడలు జరుపబడును. ఉత్సాహ వంతులైన క్రీడాకారులు, విద్యార్థులు తమ పేరును నమోదు చేసుకోగలరని అదిక సంఖ్య లో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కొరడమైనది.


# మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరైన భారస నాయకులు




**ములుగు/వెంకటాపూర్, (జనంసాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన భారాస పార్టీ సీనియర్ నాయకులు మందల కృష్ణ రెడ్డి కుమారుడు రుద్రాన్ష్ రెడ్డి మొదటి పుట్టిన రోజు కార్యక్రమం కు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,భారా స పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి రమేష్,మాజీ మండల అధ్యక్షులు అర్జీ నాయక్,కామ సదానందం,నేత రాజశేఖర్ తదితర నాయకులతో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి రుద్రాన్ష్ రెడ్డి నీ ఆశీర్వదించారు.అనంతరం భారాస జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు రుద్రాన్ష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన కానుక అందజేసినారు.

# కరుణశ్రీకి కేఎల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 09 (జనంసాక్షి) :** వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల బొల్లికుంట ఇంగ్లీష్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న కెడల ఆలియా శంకేసి కరుణ శ్రీకి విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగసాయిపేట గ్రామానికి చెందిన కరుణశ్రీ కేఎల్ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ డాక్టర్ సిహెచ్ నీలిమ అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక గ్రంధానికి కరుణశ్రీకి డాక్టరేట్ ప్రధానం చేశారు. కేఎల్ యూనివర్సిటీ కరుణ శ్రీ కి డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల రంగసాయిపేట గ్రామ ప్రజలు, మున్నూరు కాపు రాష్ట్ర



జిల్లా స్థాయి నాయకులు, వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కరుణ శ్రీ ఎంహేన్సింగ్ లెక్సికల్ ఆప్టిట్యూడ్ ఆఫ్ తెలంగాణా సెకండరీ రూరల్ గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ పేరాగ్రాఫ్ రైటింగ్ త్రూ సెలక్ట్ రీజినల్ స్టోరీస్ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు మైనారిటీ గురుకుల విద్యార్థులు

**నర్సంపేట. డిసెంబర్ 9.(జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటలో గల మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గురుకుల ప్రిన్సిపాల్ శ్రీపాల తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి చెందిన మరియం, సభిహాలు స్టేట్ లెవల్ ఆడుతున్నట్లు తెలిపారు. ఇటీవల వరంగల్లో నిర్వహించిన అసోసియేషన్ గేమ్స్ అండర్-19 కబడ్డీ పోటీల్లో పాల్గొని గెలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీపాల మాట్లాడుతూ. రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు.



# సోనియమ్మ రుణం తీర్చుకుంటాం

◆ బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి

బచ్చన్నపేట డిసెంబరు 9(జనంసాక్షి): 4 కోట్ల తెలంగాణ ప్రజల కల సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ రుణం తీర్చుకుంటామని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో సోనియాగాంధీ



జన్మదిన వేడుకలు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకు సోనియాగాంధీకి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్. మండల యూత్ నాయకులు ఎద్దు హరీష్. పిన్నింటి నారాయణరెడ్డి. తమ్మడపల్లి ఉప సర్పంచ్ మట్టి బాలరాజ్. ఆముదల మల్లారెడ్డి. అల్వాల ఎల్లయ్య. గంగామల కిష్టయ్య. అవధూత శ్రీనివాస్. అల్వాల ఉప్పలయ్య. గంధమల జంపయ్య. యువ నాయకులు మల్యాల అఖిల్ మాల. గంధమల్ల సమేశ్వర్. నీల మల్లేశం అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబసభ్యులకు భీమా డబ్బులు అందజేత



నర్సంపేట .డిసెంబర్ 9. (జనంసాక్షి): నర్సంపేట మండలంలో చంద్రయ్యపల్లి గ్రామంలో గల చంద్ర పురుషుల పొదుపు సంఘం సభ్యుడు సముద్రాల బుచ్చినర్సు ఇటీవల అనారోగ్యంతో మరణించగా అతని భార్య కమలమ్మకు సంఘ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన దుగ్గొండి సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ చేతులమీదుగా సామూహిక నిధి పథకం రూ.70 వేలు,అభయనిది పథకం రూ.10 వేలు సోమవారం సంఘా కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బానోతు రమేష్, పాలకవర్గ సభ్యులు వడ్డేపల్లి మృత్యుంజయుడు,భాషబోయిన రాజు,పాక రాజయ్య,సలపాల ప్రభాకర్,మామిడి ఐలయ్య,భాషబోయిన చరణ్ రాజ్, బానోతు సాంబయ్య,ఉప్పుల రాజు, అజ్మీర జితేందర్, ఘణకులు ఎడెల్లి మహేందర్ రెడ్డిలతో పాటు తాళ్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

◆ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి



**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 09(జనంసాక్షి):**ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ – 13, పెన్షన్లు – 1, ఇందిరమ్మ ఇండ్లు – 5, ఉద్యోగ ఉపాధి కొరకు – 2, ఇతర శాఖలకు సంబంధించినవి – 14, మొత్తం 35 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేనీ, డిఎం డిసీఎస్ఓ రాం పతి, ఏటిడిఓ దేశిరాం, డిడబ్లుఓ ఇంచార్జ్ శిరీష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**పెద్దవంగర, డిసెంబర్ 09(జనంసాక్షి):**ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుసోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ.తెలంగాణ బిడ్డలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తల్లి సోనియా గాంధీ అని అన్నారు. పార్టీకి నష్టం జరిగినా 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియాగాంధీ అని కొనియాడారు.సోనియమ్మ జన్మదినం రోజే గతంలో తెలంగాణ ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగం, కష్టంతోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని అన్నారు.ఏడాది కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో మంచి స్పందన ఉందని, మెజారిటీ ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. అంతేగాక నిరుద్యోగులకు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించామని, రైతన్నలను రుణ విముక్తులు చేశామని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు దొందూ దొందేనని.. ఆ పార్టీల నేతలు కాంగ్రెస్ సర్కారుపై అక్కసు వెళ్లగక్కడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. గత 11 ఏళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో హామీలిచ్చి నెరవేర్చలేదని.అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచంధర్, ఉపాధ్యక్షులు రంగుమురళి గౌడ్ ప్రధానకార్యదర్శి పొడిశెట్టి సైదులు, ఒరిగంటి సతీష్,మండల యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ గౌడ్, దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు,బానోత్ వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, చిలుక సంపత్,పుణ్యానాయక్, బొమ్మరా వెంకన్న, మరియు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ముందు నిరసన



**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 09 , (జనంసాక్షి) :** మండలంలోని సోషల్ వెల్ఫేర్ గురుకులపాఠశాల,కళా శాలను సందర్శించేందుకు సోమవారం బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి ఆధ్వర్యం లోని బిఆర్ఎస్వీ , బిఆర్ఎస్ నాయకులు వెళ్లారు. గురుకులంలోనికి వెళ్లనియకుండా గేట్ తాళం వేసి ప్రిన్సిపాల్ అడ్డుకోగా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన గేట్ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం తెలిపారు. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లకావత్ చిరంజీవి మాట్లాడు తూ గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కాంగ్రెస్ సర్కార్పై పోరాటం కొనసాగిస్తా మని,విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క తెలంగాణ రాష్ట్రంలో వరుసగా ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాలలో, వసతి గృహాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి తుంటే ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యా ర్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. విద్యార్థు లకు పూర్తిస్థాయిలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజ నం అందించడం లేదని అన్నారు.అధికారుల పర్యవేక్ష ణ లేకపోవడంతో గురుకులాలలో, వసతి గృహాలలో విద్యార్థులకు ఉడికి ఉడకని అన్నం, నీళ్లచారు పెడు తుంటే సంబంధిత శాఖల అధికారులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చెప్పుకుందామని అనుకుంటే అధికారులు వినే పరిస్థితులు లేరని అన్నారు. అధికారులు తూతు మంత్రంగా తనిఖీలుచేస్తూ కుళ్లిపోయిన, పాడైపోయిన కూరగాయలతో కూరలు వండుతున్నారని, మురికి నీళ్లతో బియ్యం కడుగుతున్నారని ఉదయం వండిన వాటినే సాయంత్రం పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్, బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, కనకం గణేష్, చందర్ రెడ్డి, కుంభం కుమార్, మారేపల్లి ప్రసాద్, గోవిందు అశోక్,గుండె మల్లేష్, పగిడిపల్లి వెంకటేష్,గాదె రాజు, ఎంద్రల రంజిత్ పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

◆ మంచిర్యాలలో పట్టణంలో భారీ ర్యాలీ

**మంచిర్యాల, ప్రతినిధి (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని, సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మంచిర్యాల ఐబీలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం నుండి బెల్లంపల్లి చౌరస్తా, రైల్వే స్టేషన్ రోడ్డు, మార్కెట్, ముకరం చౌరస్తా, ఓవర్ బ్రిడ్జ్ మీదిగా మంచిర్యాల ఐబీ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా అతి తక్కువ సమయంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం తో మహిళలకు ఎంతో ఆర్థిక స్వాంతన చేకూరిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



గారి కృషితో మంచిర్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్రం ఎంతో వెనుకబడిందని అన్నారు. బీజేపీ సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు.

### పర్వతారోహనలో ప్రతిభ

## కనబరిచిన ఎల్బి కళాశాల ఎన్సిసి విద్యార్థి



**వరంగల్ ఎంజీఎం,(జనంసాక్షి):** కళాశాల ఎన్సిసి పదవ తెలంగాణ బెటాలియన్ నుండి మాలోత్. భాస్కర్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం నవంబర్ 28 నుండి డిసెంబర్ 7 వంకు గుజరాత్ రాష్ట్రంలోని జునాగర్డ్లో జాతీయ జాతీయ స్థాయిలో (పర్వతారోహన), మౌంటైనింగ్ బేసిక్ కోర్స్ సక్సెస్ఫుల్ గా పూర్తి చేసుకొని మంచి ప్రతిభతో వచ్చిన సందర్భంగా పదవ తెలంగాణ బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే అభినందించారు. మరియు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 80 మంది పాల్గొంటే ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ నుండి ఏ గ్రేడ్లో మాలోత్ భాస్కర్ ఒక్కరే ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్సిసి డైరెక్టర్కు మంచి పేరు తీసుకొచ్చారని, బెటాలియన్ యొక్క పేరు ప్రతిష్టలను జాతీయస్థాయిలో ప్రదర్శించినందుకు అందరూ అభినందించారని, ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. మాలోత్ భాస్కర్ ను కళాశాలల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ, సెక్రెటరీ ఎస్ వినయ్ కుమార్, ఎగ్జిబిషన్ సొసైటీ హైదరాబాద్ మరియు ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ హైదరాబాద్ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి నందుకు యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఎల్ కుమారస్వామి అభినందించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఆదివాసీ గిరిజన మత్స్య కారులకు ఐటీడీఏ

## ద్వారా చేపలు పట్టే పరికరాలు పంపిణి చేయాలి

◆ పి.ఓకి వినతి పత్రం అందజేసిన జిల్లా గిరిజన మత్స్య సంఘాల అధ్యక్షులు సిద్ధబోయిన సురేందర్




**ఏటూరునాగారం,డిసెంబర్ 09(జనంసాక్షి):** ములుగు జిల్లా లోని ఏజెన్సీ 9 మండలాలలో ( 27) గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారుగా 700 మంది సభ్యులు స్థానిక చెరువులలో చేపలు పట్టుకొని జీవనోపాధి కొనసాగిస్తున్నరన్నారు. వీరికి ప్రతి సభ్యునికి ఐటీడీఏ ద్వారా వలలు, తెప్పలు, శీతల యంత్రాలు, నావలు, ద్విచక్ర వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా కి వినతి పత్రం అందించామని సురేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి ఎర్రయ్య బంధాల సొసైటీ అధ్యక్షులు, ఆలం శ్రీను కాల్వపల్లి, పెసా కార్యదర్శి లు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలు మండల స్థాయిలో నిర్వహించాలి



**పర్వతగిరి, డిసెంబర్ 09 (జనంసాక్షి):** సోమవారం మండలకేంద్రంలో ఎంఎడీఓ మాలోతు శంకర్ నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో చీఫ్ మినిస్టర్ కప్ పోటీల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ సీఎం కప్ షెడ్యూల్ ప్రకారం మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి 12 వరకు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు మరియు టీం లకు మండల స్థాయిలో రేపటి నుండి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. రేపు ఉదయం 10.30 నిమిషాలకు పర్వతగిరి మోడల్ స్కూల్లో అథ్లెటిక్స్ , ఫుట్ బాల్ , కబడ్డీ, ఖో –ఖో , వాలీబాల్, యోగా మొదలగు విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్ , మండల నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, పీడీలు, పిఈటీలు, పంచాయతీకార్య దర్శులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జాన్సన్ పరామర్శ



**ఖానాపూర్, డిసెంబర్ 09 (జనంసాక్షి):** పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు డబ్బా శ్రీనివాస్ తల్లి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ సోమవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి రాజ్ గంగన్న, మాజీ వైస్ చైర్మన్ ఖలీల్, మాజీ ఉపసర్పంచ్ కారింగుల సుమన్, మాజీ వార్డ్ సభ్యుడు చంద్రవాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శనిగారపు శ్రావణ్, నాయకులు కొక్కుల ప్రదీప్, కాలేరి దివాకర్, తదితరులు ఉన్నారు.

# పురుషులు కుటుంబ నియంత్రణలో ముందుండాలి

భీమదేవరపల్లి డిసెంబర్ 09(జనంసాక్షి) పురుషులు కుటుంబ నియంత్రణలో ముందుండాలి ఎటు వంటి అపోహలకు లోనవకుండా వేసక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కు పురుషులు ముందుకు రావాలని హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య తెలియచేశారు. వేసక్టమీ అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవంలో భాగంగా సోమవారం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరాన్ని డిఎంహెచ్వో డాక్టర్ విజయకుమార్, సందర్శించారు.ఆయన మాట్లాడుతూ పురుషులకు కోత కుట్టు లేని ఎస్‌వి ఆపరేషన్ చాలా తేలికనైనదని ఆపరేషన్ ముందుకు రావడం భర్తగా బాధ్యత అని ఆయన అన్నారు.ఆరోగ్య సిబ్బంది గృహ సందర్శన సమయంలో అలాగే పిహెచ్‌సి లకు వచ్చినప్పుడు కోత కుట్టు లేని ఎన్ఎస్‌వి ఆపరేషన్ గురించి అవగాహన కలిగించాలన్నారు. ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎండి యాకుబ్ పాషా,మాట్లాడుతూ శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతుల్లో కోతకుట్టులేని ఎన్ఎస్వి ఆపరేషన్ చాలా సులువైనదని దీనివల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఆపరేషన్ తదనంతరం కూడా అంతకుముందు ఎలాగైతే తమ పనులు చేసుకునే వారు అదే విధంగా కొనసాగించవచ్చునని కావున



పురుషులు ఆపరేషన్ కొరకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఇతరులను కూడా ప్రోత్సహించాలన్నారు. ఈ శిబిరంలో(27)పురుషులకు కోతాకుట్టులేని వ్యాసక్తి మీ ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు.ఈ శిబిరంలో డిఎంహెచ్‌వో డాక్టర్ విజయ్ కుమార్,మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగరాజు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా ,జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఎస్ ఓ ప్రసన్న కుమార్, ఏ మోహన్ మాధవరెడ్డి ,పి హెచ్ ఎన్ వాణి, స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 09 , (జనంసాక్షి) :**తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులసంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు 10 తేదీ నుండి సమగ్ర శిక్ష ఉద్యో గులు నిరవధిక సమ్మెకు వెలుతున్నందున మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య కి,శివునిపల్లి పాఠశా లల సముదాయాల ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్ కి,స్టేషన్ ఘనపూర్ పాఠశాలల సముదాయాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బి శ్రీకాంత్ కు సమ్మె నోటీసు అందజేయడం జరిగిందని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ బాధ్యులు గోరంట్ల యాదగిరి, ప్రజ్ఞాపురం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత 20 సంవత్సరాల నుండి చాలీచాలని వేత నాలతో వెట్టి చాకిరి చేస్తున్నమని,మాకు పి ఎఫ్ లు, ఆరోగ్య కార్డులు తదితర సౌకర్యాలు ఏమి లేవని,గత సంవత్సరం డిసెంబర్ నెలలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టిన సమయంలో టిపిసిసి ఛైర్మన్ హెూదాలో ధర్నా శిబిరం వద్దకు వచ్చి మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మి సమస్యలుపరిష్కరిస్తామని హామీఇచ్చిన ప్రస్తుతతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాకు న్యాయం చేయాలని అన్నారు.చాయ్ తాగినంత సమయం పట్ట దని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడా నికి అన్నారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని అప్పటివ రకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని అన్నారు. ప్రతి ఒక్క సమగ్ర శిక్ష ఉద్యోగి రేపటి నుండి జనగాం జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్ర మంలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ బాధ్యులు సునీత,లవన్,జ్యోతి, తాటికొండ రమేష్, రామ తులసి, శ్రావణ్, రవి,సువర్ణ రాణి, శ్రీలత,వెంకటస్వామి, రమేష్,సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# సోనియా గాంధీ సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ
- ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**పాలకుర్తి, డిసెంబర్ 09 (జనంసాక్షి):** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల- భాస్కర్ నాయక్ లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సోనియా గాంధీ కల నెరవేరిందని అన్నారు. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ ఋణం తీర్చుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు జలగం కుమార్, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్



వీరమనేని యాకాంతారావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య, కారుబోతుల శ్రీనివాస్, మండల కార్యదర్శి బైరు భార్గవ్, గాదపాక భాస్కర్, మొలుగూరి యాకయ్య, సేవాదళ్ నాయకుడు ఆదినారాయణ, జిల్లా నాయకులు పులి గణేష్, బండి పెల్లి మనమ్మ, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, పెనుగొండ రమేష్ , సలేంద్ర శ్రీనివాస్, పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# పర్వతగిరి మండలలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**పర్వతగిరి డిసెంబర్ 09 (జనంసాక్షి):**వర్ధన్నపేట నియోజకవర్గ పర్వతగిరి మండల్ లో ఎమ్మెల్యే కేర్ నాగరాజు ఆదేశాల మేరకు మండల్ లో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మరియు మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బోనొత్ భాస్కర్ జమాల్ పురం గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ లచ్చు నాయక్ ఎస్.కె అక్బర్ పాషా చల్ల వెంకన్న చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ శ్రీనగర్ శ్రీనివాస్ మరియు శ్యామల నాయక్ శ్రీనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గరికపాటి రామారావు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

పాలకుర్తి, డిసెంబర్ 09 (జనంసాక్షి) పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా సోమవారం మాజీ సర్పంచులను పోలీసులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జరుపుల బాలు నాయక్, లావుడియా దేవా నాయక్‌లు మాట్లాడుతూ చేసిన పనులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచులు నిరసనలు తెలిపేందుకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తే పోలీసులు అరెస్టు చేయడం హక్కులను కాలరాసినట్లేనని అన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించకుండా ప్రభుత్వం అరెస్టులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆందోళనలను ఆపలేరని, పోరాటాలు చేసి పెండింగ్ బిల్లులను సాధించుకుంటామని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో భాస్కర్ రెడ్డి, సైదులు పాల్గొన్నారు.




# ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు



**ఖానాపూర్ డిసెంబర్ 09 (జనంసాక్షి):**కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సోమవారం సోనియా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మైనారిటీ సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడు శౌకత్ పాషా, నాయకులు తోట సత్యం, ఆకుల వెంకా గౌడ్, శంకర్, శేషాద్రి, మీర్జా బేగ్, జహీర్, మైస శ్రీనివాస్, నరసయ్య, శంకర్, పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**స్టేషన్ ఘన్పూర్,(జనంసాక్షి) :** నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సోనియాగాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర కలను సాకారంచేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపే బంగారుతెలంగాణకు బాటలువేసిన తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజానీకం తరుపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 60 ఏండ్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెర వేర్చిన ఘనత అమ్మ సోనియ గాంధీదే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెలిదె వెంకన్న, కొలిపాక సతీష్, తోట వెంకన్న, గట్టు రమేష్, చింత ఎల్లయ్య, మారపాక వసంత్, గుర్రం రాజు, జీడి రమేష్, గట్టు కోటేశ్వర్, ఐలపాక శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఏసిపిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నడికూడ,(జనంసాక్షి):**పరకాల డివిజన్‌కు నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన చిర్ర సతీష్ బాబు ను సోమవారం రోజున ఏసీపి కార్యాలయంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ్రాట్, కోడెపాక రాజయ్య, కలకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

